(నాటిక)

# హరికేన్ లాంతరు

బలివాడ కాంతారావు

## పాత్రలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| బసవయ్య | : తండ్రి | (55 ఏళ్లు) | ఎర్రమ్మ | : కూతురు | (25 ") |
| గవిరేసు | : కొడుకు | (30 ") | శివప్పడు | : కూతురు ప్రియుడు | (30 ") |

*[స్థలం : తాటాకుల పాక. పాక ప్రక్కనే స్టేజి. స్టేజి మధ్యలో చెట్టు- చెట్టుకు ఒక గొర్రెపిల్ల కట్టి వుంటుంది దాని ఎదరగా పచ్చని ఆకులున్న రొడ్డ వుంటుంది. గవిరేసు కూర్చుని తాడు పేను తుంటాడు బనినును. చిన్న పంచె ధరిస్తాడు తలమీద చిన్న తువ్వాలు పాగాలా చుట్టి ఉంటుంది. బలిష్టంగా ఉంటాడు. కోపం అంతా తాడుపై చూపిస్తూ పేనుతుంటాడు.*

*సమయం : సాయంత్రం ]*

బసవయ్య : (పెద్ద తలపాగ, ముక్కుకు కమ్మి. నెరసిన జుత్తు. మీసాలు. పంచె యెగగట్టి వుంటాడు. ఒంటి మీద మరే బట్టా లేదు. సన్నంగా వుంటాడు. పాక నుంచి వస్తూ) ఎక్కడ కెళ్ళిందీ తెలీదు. ఎప్పుడెళ్ళిందీ తెలీదు. గొప్ప అల్లరయిపోతన్నాది. ఎదిగిన పిల్ల యింటికాడుండే యేటీ సిక్కులు. పొద్దు కుంగిపోతన్నా యింకా రానేదు (అంటూనే గొర్రెపిల్ల యెదరగానున్న ఆకులు మరింత దగ్గరగా యేస్తుంటాడు).

గవిరేసు (కోపంగా) నివ్వు వల్లకుంటావు. అందుకే అది గడుసైపోనాదిరా అయ్యా!

బస : దాని రాత తిరంనేక కన్నోరి పంచనున్నాదని.

గవి : (లేచిపోతూ) దాన్నేల వుంచాలరా? బుర్ర మీద కొంగేసి పంపేరా అంటే నామాట నీ బుర్ర కెక్కతందా!

బస : దగ్గిరా దాపలా? గాలిలో దీపం వదిలినట్టు యీ ఆడ కూతుర్ని అస్సాం అడివిల్లో తోసేమంటావురా? బుర్ర కెక్కిన మాటలనురా - యింటాను.

గవి : ఓరయ్యా - ఎప్పుడు నామాటిన్నావని - ఈనాడింటావా?

బస : ఆ అల్లుడు తక్కువోడు కాదురా! మనిషిని అమాంతంగా మింగేసి నోడురా! ఆడి గాది కడుపుకి దువ్వారంలా ఆ నోరెప్పుడూ యిప్పుకునే వుంటాడు.

గవి : ఆ నోరిప్పుకున్నోడి నోట యాదైనా సులువుగా కుక్కొచ్చునే-

బస : ఆడంత దూరానుంటే నన్నేటి కుక్కమంటావు?

గవి : పియ్యా పేడా కుక్కురా!

బస : పట్నాయుడు బాబుసేత నీ పెళ్ళాన్ని నీవు తీసుకపోరా అని నాలుగు ముక్కలు రాయించానా? మరి ఆడు దేనికీ నొంగకపోతే నన్నేటి సెయ్యమంటావు?

గవి : సెమట కారుస్తున్న ఆడి మీసాలకి, బాబూ నాయనా, నీ పెళ్ళాన్ని తీసుకుపోరా అని సల్లటి కబుర్లు రాయించి సంపంగి నూన రాయి!

బస : పుస్తె కట్టిపోయి ఐదేళ్ళయినాది! మరొచ్చినాడా? ఎదరగా వుంటే సావో రేవో తేల్చేపోదునా? నా రకతంలోనా పౌరుషం వున్నాదిరా!

గవి : (వెటకారంగా) పౌరుషం వున్నాది. ఒరయ్యా! కళ్ళు యిప్పి సూడురా, సెవులు నిక్కబొడిసి యినరా కూతురు సంగతి బయటపడ్తాది.

బస : ఒరే అది అగ్గినాటి దాయిరా!

గవి :అగ్గి. మన యింటగ్గిని ఒడిలో ఏసుకోకురా?

బస : నరుడు పుట్టించడు నారాయనుడు పుట్టిస్తాడు. కిందున్న మనం నానా కంగాలి మాటలంటే మీదున్న ఆడు యింటాడురా!

గవి : అబద్దమేల కనపడతందానికి!

బస : (కోపంగా) ఏటిరా కనపడతంది? నా కూతురు యెర్రమ్మ ఏంటిరా అపకారం సేసినాది?

గవి : అది సేస్తన్న పని యిని. ఆబోతులా, గేదెలా, పందిలా ఉడికి సచ్చిపోతంటే!

బస : నివ్వు పెళ్ళాన్ని వదిలేస్తే యిది యింటికాడుండబట్టే కదా యేళపొద్దున యిన్ని గంజి మెతుకులు దొరకతన్నాయి,

గవి : నా యిట్టం! నాను మొగోడ్ని- బలమున్న మొగోడ్ని- మీసం వున్న మొగోడ్ని, ఒక పెళ్ళాన్నొదిలి యింకో దాన్ని తెస్తాను.

బస : తెస్తావ్- తెస్తావ్. ఒక పెళ్ళాన్ని మచ్చిక చెయ్యనోడివి యింకోదాన్ని తెస్తావ్- అదీ నెత్తిన సెయ్యేసికోని పోతాది నీ దగ్గర ఏ ఆడది కాపరం సేస్తాదినే-

గవి : ఏఛీహ్ ఆ కబుర్లు! అడ్డదిడ్డంగా పేళావంటే సూడు.

బస : ఏటి సేస్తావురా? ఏటి సెయ్యగలవురా?

గవి : నీ కాడిదగ్గర బియ్యం. అందుకే గుడ్డోడివైపోయి ——

బస : నానా గుడ్డోడ్ని! తిన్నగా పోతాను. నా కెవుడి దగ్గర బియ్యం నేదు.

గవి : నాది యదార్థంరా అయ్యా! యదార్థానికి నిలబడ్డోడికి గుండేసికొట్టు - ఆడి గుండె చెదరదు——!

బస : ఎవుడెదార్థం ఆడు దప్పేసుక సాటుకుంటే అయిపోనాదా?

లోకం అనాలిరా! ఏటి! సీకటిపడిపోతన్నాది .... యింకా యెర్రమ్మ రానేదు....

గవి : ఎళ్ళు....ఎతుకు. ఆ గట్లు కోసి పెద్దోడైనోడియెంట టుప్పల్లో యెక్కడో తిరుగుతుంటాది.

బస : (ఆశ్చర్యంగా) ఎర్రమ్మ నీ తోబుట్టువురా - నీ రకతం పంచుకుని పుట్టిందిరా - అలాంటి నిందలేసి దాన్ని కోడి పెట్టను సేసి - పీక పిసుకుతావురా?

గవి : రంభా - బొంకూ కాడ సెల్లెలవనీ - పెళ్ళమవనీ ఒకటే మాట నాది! ఓరయ్యా కళ్లుమూసుకుంటే యాదీ కనపడదురా- ఆ శివప్పడు కాస్త పరపతి మీమున్నాడుకదా -సెక్కా బుక్కల మీద పైసా పరక యిచ్చుకుంటున్నాడుకదా-ఆడిసిరిని యెంగిలాకు మీద యెగిరిపడే కుక్కనాగ ని కూతురు - నాసెల్లెలు - ఆ యెర్రిది యెగరతందిరా! ఈ తలొంపు తోటి నాగుండికాయ పగిలిపోయి రకతపోర్లై పోతంటే....

బస : అల్లుడు నాడెంగా వుంటే నాకీపాట్లుండేనా? పుస్తెకట్టాడు. పారిపోనాడు. ఏ తేనెపోసిన దానితో ఆ తేయాకు తోటల్లో తైతక్క లాడతన్నాడో?

గవి : ఆడు సిగ్గిడిస్తే యిది ఆడది-దీనికి సిగ్గుండొద్దురా....

బస : (తలమీద చెయ్యివేసుకుంటూ నిట్టూర్చి) మా కాలంలో యాదైనా సన్న సన్నగా సేసుకునే వోలం! ఇదేం కాలం? మాయదారి కాలం. దెబ్బలాడుకున్నా బటాయు బయలు! ఏ కక్కుర్తి పడినా బటారుబయలే! (కోపంగా) ఇద్దరి పెళ్ళాల్ని యిడిసిన ఆ యెదవకి బుద్ధుండొద్దా? ఆడి కంటికి పసందుగా నా కూతురే రంబనాగ కనిపించిందా! ఒరే గవిరేసూ నా యెర్రమ్మ సంగతి నాకు తెలుసునురా! అది శివప్పడు కాదుకదా అంతకుమించినోడొచ్చినా దిగజారిపోదురా.

గవి : అలాగ నాకేటని కాలుమీద కాలేసుకుని కూకొని ఆ లిద్దరికీ సజ్జుసెయ్యి....సివరికి సింతతో సస్తావు (అంటూ సెయ్యి పట్టుకుని తోస్తూ) ఈ సింతలోల యింటిమీద సింతనిప్పులు పడిపోతంటే నీతి కబుర్లాడుతూ కూర్చుంటున్నాడు! కన్నతండ్రి పరుగెత్తురా దాని జుత్తొట్టుకు యీడ్సుకు రారా....(బసవయ్య కూతుర్ని వెతకడానికి వెళ్తాడు. గవిరేసు ఆ కోపం గొర్రెపిల్లమీద చూపిస్తాడు. దానికి రెండు దెబ్బలు వేస్తాడు. అలా కొడ్తుంటే- శివప్పడు రెండో ప్రక్కనించి వస్తూ)

శివ : (అడ్డుకుంటూ) నోరులేని దానిమీద అలా సెయ్యి సేసుకుంటున్నావు (శివప్పడు గ్లాస్కో పంచె, గ్లాస్కో షర్టు వేసుకుని వుంటాడు. చేతిలో రిష్టువాచీ వుంటుంది. మాంచి హుందాగా బందోబస్తుగా వుంటాడు. కుడిచేతిలో మూడు వేళ్ళకు వుంగరాలుంటాయ్. మధ్య పాపిడి తీసి నల్లని జుత్తు బాగా దువ్వి వుంటాడు)

గవి : (కోపంగా) అయితే నీమీద సెయ్యి సేసుకోమంటావా శివప్పడూ?

శివ : (చెంప అందిస్తూ) మొగోడు మొగోడి దగ్గర పౌరుషం పడితే బైరాగి బైరాగీ పోరాడినట్లుంటాది. పౌరుషం ఆడదాని దగ్గర సూపించరా గవిరేసూ!

గవి : పౌరుషం సూపించేనా యిద్దరు పెళ్ళాల్ని వదిలేసినావు?

శివ : ఇదిగో సెంప ఒకటి కొట్టు. ఇది సాలదంటే రెండో సెంపిస్తాను.

గవి : నీకు సిగ్గా ఒగ్గా?

శివ : ఈయాళ యేటి యిలాగ కస్సు బుస్సు మంటున్నావ్? నాను బయలుదేరిన మూర్తం బాగునేదా? నేక నీకు సెడ్డ యినఫర మేసను వచ్చిందా?

గవి : సేసిన పాపాలు గడించిన డబ్బుతో కడిగేద్దా మని సూస్తన్నావా?

శివ : ఏటి గవిరేసూ అలాగంతావు? ముందు పాపం, పున్నెం అంటే ఏటో తెలుసుకోగలవా?

గవి : ఓ నివ్వున్నావుకదా పాపాలు సేసినోడివి, నిన్ను సూస్తే పాపాన్ని పట్టుకుంటాను.

శివ : పట్టుకున్న పాపం సివరేదో మొదలేదో తెలుసునా?

గవి : ఎందుకురా యీ కబుర్లు? సన్నసన్నగొచ్చావు గానీ .... ఏలొచ్చినావో నాకు తెలీదేటి? ఎల్లరా - ఎల్తావా నేదా?

శివ : (నవ్వుతూ) టికెట్ కొస్తే బస్సు యెక్కిస్తారా నేదా? బస్సెక్కింతరవాత దింపడం అంత సులువురా?

గవి : టికెట్ కొనోడు ఖూనీకోరు అని తెలిస్తే పోలీసోడు బేడీవేసి తీసుకపోడా? సిరి గలగల్లాడతందని అలా మురిసిపోకురా?


శివ : ఇదేటిలాగంటావు? ఊరు పూరంతా నాను దోస్తన్నానంటే నివ్వూ నమ్మతన్నావా?


గవి : ఇలాగలాగ దోస్తన్నావా?

శివ : నాను దోస్తే గవుర్నమెంటోడు వూరుకుంటాడేటి? ఆడు యెర్రోడు కాడు. ఎర్రోలకు యేటాడి పిచ్చికుదురుస్తాడు.

గవి : ఏగిరం లెక్కాడొక్కలు తేల్చుకో - దినాలెప్పుడూ ఒక్కనాగుండవు!

శివ : జరిగి సన్నాళ్లా సప్పరిస్తాననుకున్నావేటి? సూడు ఈ పద





హారు పళ్ళు నూసినావా నదా? ఇలా గట్టిగ వున్నాయిరా:

గవి : గట్టిగున్నట్టే వుండి కదిలిపోతాయినేరా!

శివ : ఈ పళ్ళతో కొరికి కొరికి, నమిలి నమిలి మింగుతానురా!

గవి : అలా మింగుతుండు - ఎవడో ఒకడు ఒక యేటు యేసేస్తాడు.

శివ : ఒరే గవిరేసూ - ఈ గొర్రెపిల్ల యెంత సక్కగుందిరా.

గవి : లాక్కుపోతావేటి?

శివ : ఎవడికి యాది హక్కో అది ఆడికి సెందకండా పోతాదా? (అంటూ ఆ గొర్రెను తాకుతుంటే)

గవి : దాన్ని ముట్టక - ఊఁ....

శివ : ఎందుకలా రాలిపడిపోతావు?

గవి : నా కోపం పండి మంటై పోకముందే పోరా!

శివ : నీ గొర్రెపిల్ల తెల్లగున్నాది.

గవి : దిష్టేసేక!

శివ : నాను తెల్లగున్నాను.

గవి : నివ్వు కాదురా- నీ మనసు కాదురా! నువ్వు కట్టుకున్న గుడ్డలు తెల్లగున్నాయిరా!

శివ : తెల్లగున్నానని తెగజూస్తే-

గవి : ఎవరు?

శివ : ఎర్రి కాదు- గొర్రె పిల్ల.

గవి : మాటలు సరిగ్గా రానీ.

శివ : తెల్లగున్నానని తెగజూస్తే
కళ్ళు మూసుకోమంతావా?
మనసు కటుకోమంతావా?

గవి : ముందు ఇక్కడినించి పోతావా- పోవా (అంటూ కర్ర పాక దగ్గర నించి తెస్తాడు)

శివ : పోకపోతే కొట్టేస్తావేటి?

గవి : యాదో అలాంటిదే సేస్తాను.

శివ : మరియాద సెయ్యకపోతే పోనావు- నా సంగతి నీకు తెలుసును. ఈ పెపంచకా నేలుతున్నోడు ఎవడు?

గవి : నివ్వా?

శివ : మొగోడు.

గవి : నీ మొగుడు

# చైతన్యం

నేను చచ్చిపోయాను
అచేతనంగా పడివున్న నాకు
అభిషేకం చేస్తున్నారు వెచ్చని కన్నీటి
కదలని, మెదలని శిలను
కొబ్బరి నీటితో కొలుస్తున్నారు.

నన్ను భుజాలకెత్తుకుని నల్గురూ నడుస్తుం
ఉయ్యాల లూగుతున్నట్లున్నది నాకు.
చిన్నప్పుడు చిట్టిగాడు చంకనేసుకుని
లాలన చేసినట్లున్నది, కొమ్మను కాకిని చూపుతూ.

అక్కడ....
పెద్దసుబ్బయ్యగారి ప్రహరీ ప్రక్క,
నన్నే పిలుస్తున్నది జిల్లేడు మొక్క!
దారినబోయే నన్ను రోజూ పలుకరించే ఆకులపై.

పేర్మితో జేరినవి నాపై నుండి బంతి రేకులు.
రోడ్డు కడ్డంగా కూర్చొనివున్న గుడ్డి కుక్క
నన్ను పసిగట్టిందేమో. ఆడిస్తున్నది తోక.
రోజూ మాదిరి, నా పలుకరింపు వినరాక.
...న్నబోయి చూస్తున్నది ఏమీ తెలియక.

వారి ప్రక్కగావున్న నా బంగారు తాళ్ళ మెట్ట,
చానిలో కంచె వారగా పూచిన ఆ వంగ పూవు,
మాతోనే వుండ మంటున్నాయి.
మౌనంగా రోదిస్తున్నాయి.

పరుగెత్తే పిల్లకాల్వ, అడ్డుగా నిల్చిన బండ రాయి,
ఒడ్డున వత్తుగా పెరిగిన గరిక దుబ్బ,
ఎంత కాలమైనా నిలిచివుంటా మంటు న్నాయి,
నా చిరునవ్వు కోసం ఎదురు చూస్తా మంటున్నాయి.

వచ్చేశాం....
అక్కడ.....ఆ మామిడి చెట్టు కావల
పేర్చివున్న కపెల గుట్ట
నన్ను రూపరహితుడిని చేస్తుంది
నాకు తిరిగి చైతన్యాన్నిస్తుంది.

అపుడు నేను
నైరూప్యంగా నర్తిస్తాను
జిల్లేడు ఆకుకు. గుడ్డికుక్క తోకకు,
నీటిలోని రాతికి, నేలపైని పూవుకు
నూతన చైతన్యాన్నిస్తాను
వాటితోనే వసిస్తాను.

కాని ఆ లోపుగా,
నా చితిమంటల వేడిమితో వాడిపోకుండా
కొత్తగా పూచిన ఈ మామిడి పూతను
రక్షించు!

— పరంజ్యోతి

---

శివ : మొగో లందర్నీ మొగుడిలా సూసుకున్న మొగాడే గడిస్తాడురా!

గవి : జిడ్డు కబుర్లాడక.

శివ : జిడ్డులా దేన్నీ వదలకపోతేనే, అది మన హక్కవుతాదిరా! పౌరుషా లునోళ్ళకి జిడెక్కడుంటాది?

గవి : పౌరుసం గలోడే సావో రేవో తేల్చేస్తాడు.

శివ : సస్తే వచ్చిందేటిలే!

గవి : కీరితేనా మిగిలిపోతాదిరా.

శివ : ఆ కీరితిని నివ్వు సూడొచ్చినావా? ఈకన్నలు పెంచక ముందే దోసుకో! కంపినీలో ట్రయికులు రాకముందే నాలుగు రాళ్ళు కూడెయ్ సక్కని ఆడది ఒక్కసూపు సూడగానే నివ్వు గేలం గిరగిర యిసిరీరా!

గవి : (కర్రస్టేజిమీద కొట్టూ) తిరగేసి మాటాడి తిప్పికొట్టావురా! జిడ్డు యెదవా? నివ్వేలిక్కడ కొచ్చినావో నాకు తెలీదా?

శివ : ఇంత సక్కని గొర్రెపిల్లని యెవడు బాదుతున్నాడని నానొస్తే-

గవి : నానే బాదానురా! నివ్వు యిలాగ మెత్తటి కబుర్లాడి - సన్న సన్నగా దాన్ని యేసేసి మాంసం తింటావురా....నీది పచ్చి మోసం! (అరుస్తాడు).

శివ : ఎందుకలా కేకలేస్తావు? ఇదేటి అడివా వూరా?

గవి : నాలుగురాళ్ళు గడించి యీ వూరిని నివ్వే అడివి సేస్తన్నావుకదా-

శివ : ఏటి? పాడిన పాట పాడతన్నావు? నీకోసం నాను బతకాల! నా సుకం నాను సూసుకోవాల. నాను సుకంగా బతకడంకోసం నానెన్ని ఏసాలైనా యేస్తాను. ఎలాగైనా వుంటాను-ఎక్కడైనా వుంటాను.

గవి : (కోపంగా పళ్లు బిగించి దగ్గరగా కర్ర పట్టుకునే వస్తూ) ఎక్కడైనా వుండుగానీ - యీ గుమ్మం దగ్గరకు రాకు.

శివ : ఓష్ గుమ్మం - ఈ పాకకి గుమ్మం - ఈ యింటికి దివిటీవుంటే కనికరించి లాంతరు కొనిచ్చానురా—

గవి : ఎధవ లాంతరు తీసుకపో....

శివ : ఇచ్చింది తీసుకపోవడం మా వంశంలో లేదురా....

గవి : జిడ్డు యెదవా పోతావా నేదా?

శివ : నేను పోను.

గవి : పీకమీద సెయ్యేసి గెంటిస్తే....

శివ : మళ్ళా వస్తాను....

గవి : నీకు సావంటే బయంనేదా?

శివ : భయం వుంటే-యీ సన్న నూలు పంచె కట్టనురా. ఇద్దరి పెళ్ళాల్ని చిటికవేసి వదిలించుకోలేనురా!

గవి : (కర్ర అక్కడ పడేసి పీక మీద చెయ్యేస్తూ) తోసేస్తాను-సంపేస్తాను,

శివ : (నవ్వుతూ) తొయిరా- సంపరా. నీకే నష్టంరా నీ పరువే పోతాదిరా!

గవి : పోరా (అంటూ తోస్తాడు)

శివ : (ఒరిగిపోయి మళ్ళీ మొదటి స్థలంలో నిల్చొనే) నేను పోతే ఎక్కడికి పోతానో తెలుసునురా? నివ్వు అనుమానించిన సోటుకే పోతానురా? ఆ తుప్పల్లో దాగోని యేం చేస్తానో తెలుసునా? గొర్రెపిల్లని మేపుతానురా- నన్ను ముట్టక-నన్ను ముత్తే నాను జిడ్డుగాడ్ని-నువ్వే ఫర్న దిగవకు దిగజారిపోతావు.

గవి : (కర్ర తీసుకుని చిరాకుగా తల మొత్తుకుంటూ) ఏ యెర్రి దేముడు ఈడ్ని పుట్టించినాడో?

శివ : నా పేరు శివప్పుడు- శివుని వరంలో పుటానురా. ఎర్రి దేముడి వరంలో పుత్తే ఏ యెర్రయ్యనో పేరొచ్చునురా.

గవి : ఎర్రయ్య-ఎర్రి...ఎర్రమ్మ ఉండు. ఇక్కడే వుండు-దాని జుత్తొట్టుక యీడ్చుకొస్తాను. ఈ యాళ సావో. రేవో యాదో ఒకటి తేల్చేస్తాను. (అంటూ కోపంగా చూస్తూ శివప్పడిని గుద్దుకుంటూ బయటకు వెళ్తాడు.)

శివ : (వాడివేపు చూస్తూ వాడు వెళ్ళాక ప్రేక్షకులవేపు చూసి నవ్వి. మళ్ళీ సీరియస్‌గా ముఖంపెట్టి మెల్లగా గొర్రెపిల్ల కట్టువిప్పి యెత్తుకుని ముందుకు వచ్చి ముద్దులాడుతూ చెప్తాడు) ఏటీ సొగసు వల్లమాలిన సొగసు. ఇంత సొగసుతో యిది యెదిగి యామౌతాది? హా....హాఁ....కొవ్వుతో బలిసిపోతాది.




ఎవరికోసం బలుస్తాది? నాలాటి మనిషికోసం బలిసిపోతాది. పందెంలో గెలిసినా డబ్బే! యీగినా డబ్బే! ఒక్కయేటు. పదునైన కత్తితో ఒక్కయేటు! జివ్వున యెర్రని రక్తం పిచికారితో కొట్టినట్టు యెగిరితే-ఆ రకతం ఒక కుండలో-పట్టు-ముద్ద కట్టాలి. అది వండు, తిను. మనిషి ఒంట బలం పెరుగుతాది! కొవ్వు నిండిన మాంసం తిని కొవ్వెక్కిపోయిన నాలాటోడు యేమౌతాడు (నవ్వుతూ) యేమౌతాడూ? రంబా వూర్వసుల కోసం యెతపడిపోడా? ఇంత సిన్న గొర్రెపిల్ల-సొగసైన గొర్రెపిల్ల-మనిషికి రంబా వూర్వసుల దగ్గిరకి తీసుకపోతన్నాడంటే - మగాడు సెక్రవర్తికాడా? ఇంద్రుడు సెంద్రుడు కాడా? నాను యేదాంతం సెప్తున్నానని నవ్వకే గొర్రెపిల్లా! ఏదాంతంలో యెర్రున్నాదే - ఎర్రి నేకపోతే యేధాంతం నేదు! నా యెర్రమ్మలో యాపకాయంత యెర్రున్నాది. సరుకు సప్పరా సెయ్యిస్తాను - బట్టా పాతా యిస్తాను. నాదగ్గర వుండిపోయే అంటే - పుస్తెకట్టూ - పుస్తెకట్టూ అని పలవరిస్తాదేంటి? ఎదవ పుస్తె అందులో యేటున్నాది? అంత తాడు - యింత పిసర బంగారం. దానికి మించిన వైభోగం యిస్తానంటే - నీతో నీతో అని నిద్దట్లోనూ పలవరిస్తన్నాది. యెదవ నీతి - ఆ నీతిలోనా తక్కువ యేదాంతం వున్నదా? ఆ యేదాంతంలో యెర్రి యేపకాయంత నేదా? ఇష్టంవచ్చినట్టు బతకమని బెమ్మదేముడు రాస్తే. మనిషి బెర్రు బెర్రుమని యెర్రయిపోయి, యిసిగిపోయి యే సేతకానోడో నిలబెట్టిన నీతి మాయలో సిక్కుకున్నాడు. ఈ సిక్కు యిడినట్లు నేదు-ఏటీ యిసిత్రం!

(ఇంతలో మెల్లగా ఎర్రమ్మ వస్తుంది. ఎర్ర చీర కట్టుకుని వుంటుంది. ముఖాన కుంకం బొట్టు గుండ్రంగా తీర్చిదిద్దినట్టు వుంటుంది. చేతినిండుగా గాజులు. కోలగా, అందంగా వుంటుంది.)

ఎర్రమ్మ : (వస్తూనె) గొర్రెపిల్లను ఎత్తుకున్నావు- ఎత్తుకపోతావేటి?

శివ : సూడు నీలాగ సొగసుతో అటు కెక్కి కూకున్నాది.

ఎర్ర : నానే అటుకెక్కనేదు. బూమ్మీదే నడస్తన్నాను.

శివ : బూమ్మీద నడిస్తే బూమ్మీద కబుర్లాడు.

ఎర్ర : మరేటి? దేవనోకం కబుర్లాడతన్నానా?

శివ : నా కంటికి రంబనాగుండి రంబనాటి మాటలే ఆడతన్నావులే.

ఎర్ర : ఫో! యేటా మాటలు? ఎవరైనా యినగలరు.

శివ : (గొర్రెపిల్లను కట్టి) ఇక్కడ మీ అయ్యా నేడూ. అన్నా నేడూ వున్నది మనిద్దరమే నా సంగతే టంటావ్?

ఎర్ర : ఆడదాన్నని నన్నెందుకిలా అడకత్తెర్లో బిగిస్తావు?

శివ : నానేటి? నిన్ను అమ్మోరికి యాట పెట్ట నవమన్నానా?

ఎర్ర : మరి నివ్వన్న మాటేటి? అది సబబు మాటేనా?

శివ : నాను పారాయే అంటే.

ఎర్ర : ఎలా పారమ్మంటావు?

శివ : ఎర్రే - నివ్వు యెర్రిదానివో కాదో నాకు తెలీదు. ఆడోల దగ్గర నాను యెర్రోడ్ని నా మాట కాదంటే నా కెర్రికోపం.

ఎర్ర : తోవ తప్పమంటావా? ఆ వాలిపోయిన పొద్దు - సూడు అటు పొడస్తన్న సందమామ.

శివ : యేదాంతం మాయలో సిక్కుకుని యెర్రి నీతులు సెప్పక.

ఎర్ర : ఉన్నమాట సెప్తేనీకు యెర్రి నీతైపోతే నానేం సేద్దును?

శివ : నీ బతుకు యేం బాగునేదు కదా!

ఎర్ర : అందుకే ఆ పొద్దు యేపు. సందమామ యేపు సూస్తన్నాను.

శివ : అవి నీ మొగుడ్ని మోసుకొస్తాయా?

ఎర్ర : అవి తోవ తప్పకండా కదలబట్టే యీ నాటికీ నిలుసున్నయ్. నేను అలా గుంటే నిలుస్తాను?

శివ : మీ అన్న మన సంగతి పసిగట్టేసినాడు.



ఎర్ర : నానేటి తప్పు సేసినాను?

శివ : నోకం కళ్ళు యెంతకాలమో కపనేమే ఎర్ర - ఎగం యేదో తేల్సు.

ఎర్ర : ఎవురితో మాటాడినా. ఎవరెదరగా నవ్వినా రంకు కట్టితే ఆడది యెందల పడిపోవాల?

శివ : ఇలారా-దగ్గరకి రా - పడిపోవలసిన కర్మ నీకేవొచ్చిందే యెర్రీ! నీ మొగుడా - ఐదేళ్ళయి అస్సాం పోనాడు. తిరిగి నిన్ను సూడ్డానికి ఒక్కపాలొచ్చినాడా? ఒక రూపాయిడబ్బులు మణియార్డు సేసినాడా? ఆడికోసం యేల యెర్రయిపోతావు?

ఎర్ర : నాను యెర్రయినానా? ఆడకూతుర్ని - అయ్యతో యింకో మనువు సూడమని యెలాగ సెప్తాను?

శివ : రాయే - దగ్గరగా రాయే - నాయేపు సూడె - మనిద్దరం రతీ మన్మదుల్లా వుందామే....

ఎర్ర : అదంత సులువా? (పైకి చూస్తుంది)

శివ : ఎర్రిదానా? అటు ఆకాశం యేపు సూస్తే యేటి కనిపిస్తాది?

ఎర్ర : (క్రిందికి తల దీస్తుంది)

శివ : కిందికేల సూస్తావు- గరుగునేల కనిపిస్తాది."

ఎర్ర : మరెటు సూడమంటావు?

శివ : నా మెరిసే కళ్ళల్లోనికి సూడు. అప్పుడు ఇద్దరి కళ్ళు మెరిసి ఒకటౌతాయ్. కళ్ళొకటైతే ఒళ్ళొకటౌతుందే యెర్రి పిల్లా.... (అంటూ దగ్గరకు చేర్చుకోబోతే తప్పించుకుని)

ఎర్ర : అప్పచెప్పిన వాడి కళ్ళవేపొకసారి అలాటి సూపులు సూసి గిలిగింతలు పెట్తావు. పార్రాయే అంటావు. ఎక్కడికి పార్రాను?

శివ : నా ఎంట పార్రా!

ఎర్ర : అన్ని గుది బంధాలు తెంపుకుని పార్రాడం అంత సులువా?

శివ : మరేం సేస్తావే?

ఎర్ర : నీలమ్మ గుడి దగ్గర పేణంలేని యీ పుస్తెలు పీకి పారేసి పేణంవున్న కొత్త పుస్తెలు కట్టూ అంటే వుండే వుండే అని ఎలాగో లొంగదీసుకుని

శి : ఏటా మాట?

ఎర్ర : కక్కుర్తిపడి నన్ను యెంగిలాకుసేసి ఈదిలో యిసిరేద్దామని సూస్తన్నావా?

శివ : ఓ యబ్బో.

ఎర్ర : నాకు మిగిలిందేటి? మానం. మానం అందరికీ అమ్మేస్తే బజారు ముండనని పేరెట్టేరా?

శివ : నివ్వలాగని నా మనసు పటపట యిరిసేస్తన్నావ్.

ఎర్ర : ఉన్నమాటని నీ దగ్గర సెడ్డ అయిపోతాను.

శివ : నీకు తెలీదే యెర్రీ (చెయ్యిపట్టుకుంటూ) నివ్వె నా దేవతవే.

ఎర్ర : బతికినన్నాళ్ళు బానిస- ఛస్తే దేవత. ఇదేనా బతుకు.

వ : నిన్ను సావనిస్తానా యెర్రీ! దేనికైనా ముందు యెనకా అన్నారుకదా! నాకెన్ని సిక్కులున్నాయో నీకేటి తెలుసు?

ఎర్ర : నీ సిక్కులు పోడానికి నన్ను సిక్కుల్లో తోస్తావా? ఇది నీకు న్యాయమా?

శివ : నివ్వూ నీ బాబునాగ - నీ అన్ననాగ పెద్ద మాటలాడతన్నావు. తొలీత నాయం అంటే యేటే సెప్పే-

ఎర్ర : ఊరంతా మొగోడికి జవాబు సెప్పమనరు. కాలమంతా ఆడదానికి అట్టుడికించేసి పిచ్చెక్కిస్తారు. నీకోనాయం - నాకోనాయం శివప్పడూ? నామెడలో కొత్త పుస్తెలు కట్టలేవు-నా మానాన నన్ను వుండనియ్యవు.



"దీపపుకాంతి దెచ్చి, వెలదీయెదనింపితి పాలవెల్లిగా"
—చిత్రం : పవని కిరణ్, తెనాలి

శివ : అదే నా మాట! అంతలోనే సమ్మందాలు తెంపేస్తావా?

ఎర్ర : ఈ నాటికీ నీకూ నాకూ సూపుల సమ్మందాలు గానీ యింకేమీ లేవు- ఎలిపో.

శివ : కొత్త కొత్త మాటలు నేర్చినావే.

ఎర్ర : అయ్యో. అన్నా వచ్చే యేళయినాది. అగ్గేసి వండకపోతే ఆలు పస్తుంటారు (అంటూ లోపలకు వెళిపోబోతే శివప్పడు అడ్డుకుని)

శివ : నాను బతికుంటే నీకు నష్టమా? సెప్పు సచ్చిపోతాను.

ఎర్ర : బతికి నానే నష్టపోనాను. ఎవరెందుకు సావాలా- నానే సచ్చిపోతానులే.

శివ : (ఆమె నోరు మూస్తూ) అబ్బ అంత మాటాడకు. దుర్దాహం యేసి యిలాగ యేదో వాగేసినానుగానీ, మాటలకి కాలదోషం పట్టించిన మనిషిని కాను.

ఎర్ర : కల్లిబొల్లి మాటలాడితే లొంగిపోను- దారొదులు.

శివ : యేలు సూపించుకున్న ఆడదానికి ఆ పౌరుషం పామై కరుస్తాది సుమా!

ఎర్ర : నీలాగ ఆరిచ్చి నూరిచ్చి అన్యాయాన్ని కొనుక్కోను. నా పౌరుషం మెరుపునా మెరిసిందంటే.


శివ : ఆ. సలి పిడుగు నీ మీదే పడ్తాది. నీ బాబు యెర్రమ్మని యెంచెంచి పేరెట్టాడు.

ఎర్ర : దారొదులు.

శివ : ఒదలకపోతే యేటి సేస్తావ్?

ఎర : ఏటిసేసానా? ఎరెతి యాడెనా సేసేసాను.

ఆయన మొహటికి సాదాగా బొంబుకొళ్ల
బోతున్నారు రక్షించు స్వామీ!



శివ : (పకపక నవ్వుతూ) నివ్వే గెలిసినావు యెర్రమ్మా ఆడదంటే అలా గుండాల. రేపొద్దున్న నాను పుస్తెకట్టి గుండె మీద సెయ్యేసుకుని ఆయిగా నిద్దరోతాను. ఎవరికీ లొంగని ఘటంయిది! ఇది జారుముడి కాదు. గట్టిముడి. హాఁ....హాఁ.. హాఁ (అంటూ త్రిప తప్పుకుంటే యెర్రమ్మ గబగబ పాక లోనికి వెళిపోతుంది. అలా ఆమె వేపు చూసి నవ్వుతూ చప్పున ఆపి కోపంగా చూస్తూ, పెదాలు పళ్ళతో కరుస్తూ, పిడికిలు పట్టి)

శివ : (వెక్కరిస్తూ) గట్టిముడి! లొంగనిఘటం! పిడుగు! యీ పద్దుకు మాలినోలందరిసేత మాటపడ్డాను. యాదో ఒకటి దక్కించుకోకండా కదలను. యాటున్నాది? (అంటూ యిటూ, అటూ చూచి) ఎర్రినాటిదే యీ గొర్రెపిల్ల. దీన్నొట్టుకపోతాను (అని దానిని విప్పియెత్తుకుని బయటకుపోతాడు).

గవి : (బయటి నించి వస్తూ) యేదీ - గొర్రెపిల్లేదీ? (ఇటూ, అటూ చూసి) కట్లిప్పుకుని మందకాసి యెలిపోనేదుకదా? (అంతలో చేటలో బియ్యంతో ఎర్రమ్మ చెరగడానికి వస్తే చప్పున చూసి). ఎప్పుడొచ్చినావే?

ఎర్ర : (బియ్యం చెరుగుతూ) ఇప్పుడే—

గవి : ఇంత నేటు గేలొచ్చినావు?

ఎర్ర : ఇంతకముందు యెన్ని దపాలో నేటుగ రానేదా?

గవి : ఈ యేళ సంగతి సెప్పు?

ఎర్ర : ఎన్నడూ అడగనోడివి యీ యాళ యేల రొక్కించి అడగతన్నావు?

గవి : గొర్రెపిల్ల యెవడు దాసినాడో ముందు సెప్పే?

ఎర్ర : ఆ సెట్టుకాడే వుండాల!

గవి : ఎవుడొట్టుక పోనాడో సెప్పే?

ఎర్ర : ఎవడో దొంగొట్టుకపోతే నాను జవాబుదారినా,

గవి : ఆ డొట్టుకపోతే నివ్వేల సెప్తావులే!

ఎర్ర : ఎవడాడు?

గవి : ఎవడా? ఏం తెలీనట్లు యెందుకా యేషాలు?

ఎర్ర : నానేం యేషాలేశాను? ఏసినోడివి నివ్వే.

గవి : నానా?

ఎర్ర : తప్పు గిప్పు నేకండా పెళ్ళా నొన్నొదిలీసినావుకదా!

గవి : నీలాగ.... నీలాగ.

ఎర్ర : ఎయ్యినిందలు ఎయ్యి!

గవి : కనపడిందానికి నిందరెందుకే!

ఎర్ర : ఏటి కనపడతంది?

గవి : రోజం కళ్ళు కప్పనేవే.

ఎర్ర : మ్మన లోకానికెందుకు తెస్తావు?నీ కళ్ళు సరిగ్గున్నయా?

గవి : ని మొగుడు దూరాన్నున్నాడు. పెద్ద కబుర్లాడకే! బరి తెగించకే!

ఎర్ర : అయిన అన్నవు అయ్యావ్వగానీ- అడ్డమైన డొంకదార్లు తిరిగినోడివి నాకు సెప్పొచ్చినావు!

గవి : నాను సింతలోల వంశంలోన కిరీటాన్నే- ఏ దారి పడితే నాకేటే?

ఎర్ర : అలాగ రెండు కళ్ళూ నెత్తికెక్కించుకుని నడు- ఏ బురదనో కూరుకుపోతావు.

గవి : నా నెప్పుడో కూరుకుపోతానులేయే- నివ్వు పీకమొయ్యిగా యిప్పుడు కూరుకుపోనావుకదా! ఆ శివప్పడు- ఆ శివప్పడు-

ఎర్ర : నిందొసే కప్పవలసిన తోబుట్టువు నివ్వే యిలాగంటే?

గవి : నాను గుండేసి కొట్టినా అబద్దం ఆడనే! ఉన్నది అంటానే....

ఎర్ర : నీ పొరకప్పిన కళ్ళకి లేనిది వున్నట్లు కనిపిస్తే అది నిజమైపోతాదా? తోబుట్టువే నిందేస్తే - వూరోలు కొందరాళ్ళు నామీద రువ్వి నన్నిడతారా?

గవి : ఆడదానివే! మొగుడెక్కడో దూరానున్నాడే - ఎంత గుమ్మటంగుండాల - ఎప్పుడూ యేలెత్తి సూపించకండా మెసలితే - నీకు సక్కదనం, మాకూ సక్కదనం, లోకానికీ సక్కదనం....

ఎర్ర : అనురా - అను - మాయమ్మేవుంటే నాకీగతి పట్టేదా? నాకూతురికి వయసుతో వురిపోస్తావా అని అయ్యనీ, నిన్నూ నిలదీసి అడిగేదికాదా! మొగోడితో మాటాడితే నేరమైతే యెయ్యిరా నిందలు - యెయ్యి - ఊరంతా డప్పేసి సాటు - నాకేటి ఆడదాన్ని-

కడుపుమంట మందుబిళ్ల
మింగడానికి బదులు ప్రక్కనే
వున్న పాముబిళ్ల మింగారట్టే
వుండే...?.??



గవి : ఏటి సెయ్యగలవు?

ఎర్ర : ఒళ్ళు వండి యాదేనా సేస్తాను. పిల్లలున్నారా. పాప లున్నారా? నా మీదపడి అమ్మో అని ఏడ్డానికి? నేనిది పస్నట్టు సెప్పి ఒక బిరుదు నివ్వే తగిలించుకోరా (అంటూ లోపలకు వెళిపోతే గవిరేసు యిటూ అటూ, కదలుతూ గొర్రెపిల్ల జ్ఞాప కానికి వచ్చినట్లు యిటూ అటూ వెతికి అప్పుడే "వచ్చిం దిరా?" అంటూ వచ్చిన బసవయ్యతో.)

గవి : ఆఁ- వచ్చింది. వండతందిగాని- ఎళ్ళు ఆ శివ్విగాడు గొర్రెపిల్ల నెత్తుకపోనాడు. పట్టుకొని యేగం పార్రా (అన గానే బసవయ్య వచ్చిన తోవనే వెళ్ళిపోతాడు. ఇటూ. అటూ కోపంగా తిరుగుతుంటే ఎర్రమ్మ లాంతరు వెలిగించి చెట్టు కింద తెచ్చి పెడ్తుంటే.)

గవి : ఆ లాంతరు ఆడిచ్చిన లాంతరు- యెదవ లాంతరు అవతల పారే!

ఎర్ర : ఇన్నాళ్ళూ పారేనేక పోనావా?

గవి : నా మొకం సూసి యిచ్చినాడనుకున్నాను.

ఎర్ర : నీ మొకం సూసే యిచ్చినా నన్నాడు.

గవి : బయట కలాగన్నాడు. లోపల నీ ముకం సూసుకున్నాడు.

ఎర్ర : ఏటా యెర్రెర్రి మాటలాడతన్నావు?

గవి : వూరంతా అట్టుడికిపోతంటే నా మాటలు నీకు యెర్రెర్రి గానే వుంటాయే. నీ కంటె పెద్దోడ్ని. పెద్దోడి దగ్గర పెద్ద కబుర్లాడక.

ఎర్ర : ఏటి సేస్తావేటి?

గవి : కాళ్ళు, సేతులు యిరిసి కట్టేసి కొంపలో పడేస్తాను.

ఎర్ర : అయ్య రాని! నీ తాగుడు కబుర్లు కట్టిస్తాను.

గవి. సూడే వాసన! నేను తాగనేదే - ఈ నాడు ఆడికి గొర్రె పిల్లాదిలేసినావు. రేపు ఆడు యిల్లెత్తుకపోతే వూరుకుంటావు! ఈయాళ అరికెన్ లైటిచ్చినోడు - రేపు ఆ యెలుగులో నీ ముకం సూస్తాదని సుద్దపండి యిస్తాడే....

ఎర్ర : ఈయాళ యేటో నన్ను యెర్రెర్రి సేసేస్తన్నావు? నా మన సెంటో ఆరోలాగైపోతున్నాది.

గవి : నిజం అంతా బయటపడిపో- అప్పుడా?

ఎర్ర : పెపంచకం ఒక్కసారి మారిపోనాదాయేటి! నాను ఆడ దాన్ని (కన్నీటితో) నాను మొగుడక్కార సెయ్యనేదు. అందుకే నాను సెప్పల్లేవు, ముక్కునేదు, కళ్ళులేవు, జుత్తు వున్నాది - ఈ జుత్తు పట్టుకుని యీడ్సీరా. ఓరన్నా - యీడ్సీరా? నీ కడుపు నిండిపోతాది. (అంటూ పాక లోప లకి పోతుంది).

బస : (మెల్లగా తల వంచుకుని ఒక్కడే వస్తాడు.)

గవి : ఏమిరా? గొర్రెపిల్లేదిరా?

బస : ఆడు అరికెన్ లాంతరిచ్చినాడట! ఆ అప్పు కింద యీ గొర్రెపిల్లని జమ కట్టేసుకున్నాడట!

గవి : ఇది వూరా-అడివా? ఏటీ మోసం! గొర్రిపిల్లాట్టుకుపోయి- సుట్టరికాలు కలపతన్నాడేటి? ఎదవ - కక్కుర్తిపడే గడిస్త న్నాడు. గొర్రెపిల్ల రకతం చూసినాడంటే - ఆడి సేత అంత రకతం కక్కించనా?

శివ : (వస్తూ) ఇది వూరేరా - అడివికాదురా! అన్నమాట కాదనోడు అడివిలోనే వుండాలిరా!

గవి : అనలేని మాట అన్నానని అన్నావంటే - యీ వుగట్టించు కునే వచ్చినావా?

శివ : యెదవలాంతరు తీసుకపొమ్మని అనలేదురా?

గవి : అన్నాను.

## ఇది ఎలిజీ కాదు!

కలల కుటీరం
కాలిపోయింది!
వెలుగుతున్న నక్షత్రం
విరిగి పడిపోయింది!
నా నరాల్లో ప్రాణాన్ని ప్రవహింపజేస్తూ
నీ నవ్వు మధ్యలో తెగిపోయి
ఏ చెట్టు కొమ్మల్లో ఇరుక్కుపోయిందో!
ఏ పిట్ట తన ముక్కున కరుచుకు
పోయిందో!

చిరునామా చెరిగిపోయినా
అరవిరిసిన నీ నవ్వు మాత్రం
నా గుండెల్లో సంస్మృతిగీతమై
మండుతూనే ఉంటుంది!!

—అదృష్టదీపక్

శివ : ఇచ్చింది తీసుకపోటం మా వంశాన నేదని నేను అన లేదా?

గవి : అన్నావు.

శివ : నీకు నా లాంతరక్కర్లేదు- నాకూ అక్కర్లేదు. మరి నా రుణానికి నివ్వుండవుకదా.

గవి : సచ్చినార- పుట్టి పుట్టి ఈ జిడ్డుగాడి వంశాన పుట్టాలా ?

శివ : నివ్వంత పౌరుషంగల వోడవనే-లాంతరు బదులు గొర్రె పిల్లాట్టుకపోనాను.

గవి : నివ్విచ్చిన లాంతరికి పేణం నేదురా- నా గొర్రెపిల్లకి పేణం వున్నాదిరా.

శివ : ఏటీ మాట? లాంతరునాగ గొర్రెపిల్ల యెలుగిస్తాదా? లాంతరు యిలవ పదిరూపాయలే- నీ గొర్రెపిల్ల యిలవ— మరంతేనా?

గవి : లాంతరు నా ముకం కనపడాలనిచ్చావురా? రంకూ బొంకూ ఎన్నాళ్ళు దాస్తావురా?

ఎర్ర : (బయటకు వస్తూ తండ్రితో) సూడయ్యా! ఈడు నివ్వు యింటికాడ లేనప్పుడు శుద్దబద్దం నేకండా వాగతన్నాడు. నేరం సెయ్యని సెల్లెలిమీద అలా రాలిపోవద్దని సెప్పయ్యా.

గవి : నేను రాలిపోనేదే! నివ్వే యెండుటాకు నాగ రాలిపోయి, అగ్గిలోపడి బూడిదై పోతన్నావే.

ఎర్ర : ఉన్నమాట అన్నానని ఆడికి నా మీద పీకమొయ్య కోపం. అట్టుడికినట్లు వుడికిపోతన్నాడు.

గవి : ఓరయ్యా! బసవయ్యా! మీ బాబు మంచి పేరెట్టి నాడులే. అలా డూడూ బసవన్నలాగ బుర్రూపుతా వేలరా? ఇద్దరూ ఒకసోట సేరినారు. అడగరా?

ఎర్ర : అడగడాని కేటున్నాది? ఏటి జరిగిపోనాది?

గవి : ఒళే నివ్వూరుకోయే - మాటాడితే అలా శివాలెయ్యకే -

ఎర్ర : శివాలు నానేస్తన్నానా? నివ్వేస్తన్నావా? మచ్చ యెరగని

మా అయ్య బుర్రమీద ముత్యాల కిరీటం తీసుకుని - అడ్డ దిడ్డంగా వాగి, ఆడి బుర్రమీద ముళ్ళ కిరీటం పెట్టేకురా! (అంటూ పాకలోనికి పోతుంది.)

గవి : ఒరే శివ్విగా-మా అయ్య బెడ్డ ఒంగిసి [illegible] భూమిలో దాగుంటే. నివ్వు కప్పమింగిన పాములా కదలకపోతే యెలాగరా? సెప్పు....నివ్వులాంతరేలిచ్చినావు?

శివ : పాపం! ఆ ఆడకూతురిమీద అలాగ పులిలా యెల పడిపోతావురా?

గవి : నాను పడ్డానా - నివ్వు పడ్డావా?

బస : (కళ్ళొత్తుకుంటూ దాని దినాలు బాగునేక కన్నోరి పంచ సేరితే.

శివ : ఏం జరిగిపోనాదని అలాగేడుస్తావు? అది మొగుణ్ణి కట్టుకుని యేం సుకపడిపోనాది?

బస : కనికారం పడి, దాని మంచితనం సూసి.

శివ : నేనేటి శిఖండినా యేటయ్యా అలాగంతావు?

గవి : నమ్మకండా వున్నాడు. అసలు సంగతి యిప్పిసెప్పరా?

శివ : తెల్లగున్నానని తెగ సూస్తే కళ్ళు మూసుకోమంతావా? మనసు కట్టుకోమంతావా? వయసొచ్చిన పిల్లమీద యింతో అంతో కనికారం సూపిస్తే - మళ్లా నాకే మాటలా?

ఎర్ర : (లోపలనించి చప్పున నాగులా బుసకొట్టూ వస్తూ శివప్పడి మీద కురికి) ఒక రకతాన్న పుట్టిన మాటాడు.

శివ : ఉన్నమాటంటే కోపం యేల?

ఎర్ర : నివ్వన్నది కానిమాట!

శివ : నీ మొగు డొడిదీలేదా? పాపం నివ్వు దిగాలుపడలేదా? గవిరేసో! యేదో సన్న సన్నగ జరిగిపోయిన సంగతులు. ఇలాగ యాదిలో పడేడం యెందుకురా? ఊరుకోరా! బసవయ్యా! ఎవురి గొయ్య తవ్వినా ఎవురి బూడిద తాకినా యాదో యిలాంటి డొంక తిరుగులుంటాయిరా. అందుకే మనకి బెమ్మదేముడు బుర్రలో యింత సీక్రిట్ యినపర మేనస్లు దాసుకోడానికి సోటిచ్చినాడు కదా. సీక్రిట్ నేకపోతే మనిసి జన్మనేదురా!

ఎర్ర : (తండ్రి దగ్గరగా వచ్చి) ఓరయ్యా నివ్వు నమ్మతన్నావా? తలొంచినావు. నివ్వు నమ్మతన్నావు. (ముందుకొస్తూ) ఆడదానిమీద కన్న తండ్రికే కనికారంనేదు. అన్నదమ్ముడికి అంతకన్నానేదు. వలసి వచ్చిన మగాడికీనేదు. ఈ లంతా నన్ను పొగిడిన నాలుకతోనే తిట్టన్నారు. తాకిన సేత్తోనే పొడుస్తారు. రొమ్మును తాకి రొమ్మును కొట్టే జాతి మీది. ఆడదాని వూసు వస్తే అంతా బటారుబయలే- అంతా బటారు బయలే (ఏడుస్తూ లోనికి వెళ్తుంటే.)

బస : దాని వుసురోసుకున్నావు శివప్పడో.

గవి : ఆడినేలనాల? ఆడు ఆస్తి వున్న గాదెకిరద యెలక ఒక్కపెట్టెట్టే.

శివ : అంత పౌరుషం వుంటే సెల్లెల్ని ఆపనేకపోయావా? బోడి పౌరుషం. బోడి కబుర్లు.

గవి : సూడే ఓ వెర్రి! నీ మూలాన మా బుర్రలు బోడిగుళ్ళయిపోతన్నాయ్. ఆ శివ్విగాడు ఉన్నదున్నట్టు సెప్పేసినాడు. ఆడలాగన్నందుకు ఆడి బుర్ర బద్దలుకొట్టేద్దును. మరి మా సరుకులో నాడెంనేదు.

ఎర్ర : (చప్పున తిరిగి) ఇంకేటంటావో అనీ - అనీ (అరుస్తుంది).

గవి : ఆలా అరిస్తే అదిరిపడిపోతాననుకున్నావా?

ఎర్ర : నివ్వేల అదిరిపడాల? అయిటయిటకి మీరు చేస్తన్న పనులకి అదిరిపడిపోవటం నాకే అలవాటైపోనాది. ఏమని యెదురు తిరిగితే దబ్బుడు దబ్బుడు యేసేస్తారు. శివప్పడూ-పండు అని ముచ్చటపడినోడివి. సప్పరించి మింగేస్తన్నావు. మీరంతా యిసిరిన బెడ్డలు....చెర్రుచెర్రుగా తగిలి నన్ను యిడతన్నాయా? ఆకాశం యానాటూ మీదపడిపోదునే. భూమే బద్దలైపోతుంటాది. సీతమ్మ నారిని అలనాడు అందులో తోసినారు కదా-నన్నూ తొయ్యండి-నన్నూ తొయ్యండి.

శివ : ఒకసేత్తో కొట్టే చప్పట్లు అవుతాయా?

గవి : నాగునాగ సెగిత్తే జడిసిపోతావా?

ఎర్ర : మీరేల కర్రలతో పెట్టెట్టాల? పౌరుషమైన నాగుతల పగుల్చుకుని అదే సస్తాది. (పరుగెత్తి లైటు పట్టుకుంటుంది.)

బస : ఓరయ్యా - గవిరేసూ!

శివ : అలాగ జడిపిస్తావిరా! సస్తానన్న వాళ్ళు సెప్పి సస్తారా?

గవి : సుట్టుపట్ల తాటాకుల యిల్లున్నాయి. యెందుకలా జడిపిస్తావు?

ఎర్ర : మీ యిల్లేల కాలిపోవాల? మీ యెంట పోలీసు లేల తిరగాల? అయ్యా! నీ కడుపున పుట్టినందుకు రుణపడ్డాను. బతికుండి వడ్డీ పెంచినాను. సచ్చి అప్పు తీర్చుకుంటానులేరా.... (అంటూ లాంతరు పట్టుకుని బయటకు పరుగెత్తి వెళ్ళిపోతుంది. బసవయ్య నాలుగడుగులు ముందుకేసి ఆగి.)

బస : ఒరే నాయనా గవిరేసూ అది పౌరుషమైన దాయిరా ఎల్లిరా ఎల్లు.

గవి : సచ్చిపోవడం అంత సులువా?

బస : ఒరే నాను ఆపలేనురా. నివ్వే ఆపగలవురా. ఎల్లురా యెల్లు.

గవి : దానికి అలవాటే అలా గనడం.

శివ్వ : అదెక్కడ సస్తాది?

బస : ఓరయ్యా-ఓరయ్యా మంటలురా (అంటూ బయటకు పరుగెత్తుతాడు. మిగతా యిద్దరూ అటువేపు పరుగెత్తుతారు. కాస్సేపు పోయాక బసవయ్య తలమీద పాగాతో కళ్ళు కప్పుకుని యేడ్చుకుంటూ స్టేజిమీదకు వస్తే వెంటనున్న శివప్పడు)

శివ : ఊరుకో బసవన్నా ఊరుకో. అది అగ్నిగండాన పుట్టింది.

బస : (ఏడుస్తూ) నా అగ్గి లాంటి కూతురు అగ్గిలో కలిసిపోయిందో (అంటూ చెట్టుదగ్గర కూలబడి యేడుస్తుంటే-తెర.)



"నిద్రనించి లేచే మీ ముఖం
నిండుగా, వికసించిన సూర్యకాంతి పుష్పంలావుండాలని"

—చిత్రం : మేఘే, బొంబాయి